# 26

# బలమైన రాజు

## యూదా రాజైన యోతాము

## (2 రాజులు 15:32-38)

ఉజ్జియా తరువాత వచ్చిన[1] యోతాము పరిపాలనను గూర్చి బైబిలు అనేక వివరాలను యిస్తుంది: అతను రాజైనప్పుడు ఇరువది ఐదేండ్లవాడై పదహారు సంవత్సరములు పరిపాలించాడు. అతని తల్లి సాదోకు కుమార్తెయైన యెరూషా 2 రాజులు 15:34-38లో మనమీలా చదువుతాము:

1. "ఇతడు యెహోవా దృష్టికి నీతిగా ప్రవర్తించి తన తండ్రియైన ఉజ్జియా చర్యను పూర్తిగా అనుసరించెను."

2. "అయినను ఉన్నత స్థలములను కొట్టివేయకుండెను."

3. "ఇతడు యెహోవా మందిరమునకున్న యెత్తయిన ద్వారమును కట్టించెను."

4. "ఆ దినములలో యెహోవా సిరియా రాజైనా రెజీనును రెమల్యా కుమారుడైన పెకహును యూదా దేశము మీదికి పంపనారంభించెను."

రెండు దినవృత్తాంతములు 27 గుర్తింపదగిన మరి మూడు సంగతుల యొక్క సమాచారాన్నిస్తుంది:

1. ఆతడు తన తండ్రియైన ఉజ్జియావలె "యెహోవా మందిరములో ప్రవేశింపలేదు" (27:2).

2. అతడు విస్తారమైన భవన నిర్మాణములో మునిగి ఉన్నాడు. "మరియు అతడు యూదా పర్వతములలో ప్రాకార పురములను కట్టించి అరణ్యములలో కోటలను దుర్గములను కట్టించెను" (27:4).

3. అతడు అమ్మోనీయుల రాజుతో యుద్ధము చేసి జయించెను గనుక అమ్మోనీయులు విస్తారంగా అతనికి కప్పములు సమర్పించారు (27:5).

"ఈలాగున యోతాము తన దేవుడైన యెహోవా దృష్టికి యథార్థముగా ప్రవర్తించి బలపరచబడెను" (27:6) అని చెబుతూ దినవృత్తాంతముల రచయిత అతని పరిపాలనను సంక్షిప్తంగా రాశాడు.

2 దినవృత్తాంతములు 27:6లోని కొద్ది మాటలలో, మనం కూడ బలవంతులమెలా అవ్వగలమో కనుగొనవచ్చును. మనం దేవుని పని చేస్తూ ఉన్నప్పుడు, మన బలము – మన సామర్థ్యము లేక శక్తి – మననుండి కలుగదు; అది దేవుని నుండి కలుగుతుంది! పాత నిబంధన కాలములో, "యెహోవా కత్తి చేతను ఈటె చేతను రక్షించువాడు కాదు; ... యుద్ధము యెహోవాదే" (1 సమూయేలు 17:47)[2] అని చెబుతూ తన ప్రజలకు నిరంతరము పాఠాలు నేర్పుటకు దేవుడు ప్రయత్నించాడు. క్రొత్త నిబంధనలో కూడ, దేవుని యొద్దనుండి వచ్చిన మన బలమే, దేవుని చిత్తాన్ని నెరవేర్చాలని మనం జ్ఞాపకం చేయబడ్డాము. "నన్ను

బలపరచువానియందే నేను సమస్తమును చేయగలను" (ఫిలిప్పీయులకు 4:13) అని పౌలు వ్రాశాడు. ఆయన దేవుడు ఎలాంటివాడో చెబుతున్నాడు, "మనలో కార్య సాధకమైన తన శక్తి చొప్పున మనము అడుగువాటన్నింటి కంటెను, ఊహించువాటన్నింటి కంటెను అత్యధికముగా చేయశక్తిగల దేవుడు" (ఎఫెసీయులుకు 3:20).

నీవు సామర్థ్యము కలవాడివి కావాలని కోరుకొంటున్నావా? నీవు శక్తిమంతుడవు కావాలనుకొంటున్నావా? నీవు ఎలా అవుతావు? "తుదకు ప్రభువు యొక్క మహాశక్తిని బట్టి ఆయనయందు బలవంతులై యుండుడి" (ఎఫేసీయులకు 6:10). శక్తిగల దేవుని సేవకుడై యుండుటకు ముఖ్యమైనది ఆయన ఆజ్ఞలకు విధేయత చూపుట. యోతాము "తన మార్గములను ప్రభువైన యెహోవా యెదుట సరిచేసుకొన్నాడు కాబట్టి బలవంతుడైనాడు." నీవు కూడ నీ మార్గములను ఆయన యెదుట సరిచేసుకొన్నట్లయితే, – మరో విధంగా, నీవు దేవుని ఆజ్ఞల ప్రకారం జీవించినట్లయితే, – నీవు కూడ మన పరలోకరాజు యొక్క సేవలో బలవంతుడవైన యోధుడవు అవుతావు.

---

సూచనలు

[1]సుమారు క్రీ.పూ. 750–732లో యోతాము పరిపాలించడు. అతడు తన తండ్రియైన ఉజ్జియాతో (అజర్యా), సుమారు క్రీ.పూ. 740 వరకు సహపాలకుడు. తన తండ్రి కుష్ఠరోగముతోనుండుట వలన. [2]ద్వితీయోపదేశకాండము 8:17; యెహోషువా 24:12, 13; 2 దినవృత్తాంతములు 20:15; కీర్తనలు 44:3–7; హోషేయా 1:7; జెకర్యా 4:6 కూడ చూడు. దీనితో పాటు, ఇశ్రాయేలీయులు దేవుని సహయం లేకుండ కానాను వశపరచుకొన ప్రయత్నించినప్పుడు (సంఖ్యాకాండము 14:39–45) వారి అపజయపు ఉదాహరణను కూడ చూడండి మరియు హిజ్కియా దినములలో సన్హెరీబు యొక్క సైన్యపు అపజయము (2 రాజులు 19:35).